ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 08.09.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈరోజు సౌదీ అరేబియాలోని రియాద్‌లో భారత్-గల్ఫ్ సహకార మండలి-జిసిసి మొదటి విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొంటారు.
2. జమ్మూ కాశ్మీర్ లో శాసన సభ ఎన్నికలు పూర్తి కాగానే రాష్ట్ర స్థాయి హోదా తిరిగి కల్పిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు.
3. ఆంధ్ర ప్రదేశ్‌లోని యానాంలో ఈ రోజు అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (IMD) హెచ్చరించింది.
4. పారిస్ పారాలింపిక్స్ లో బంగారు పతకం సాధించిన నవదీప్ సింగ్‌ను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి అభినందించారు.

**JAISHANKAR - RIYADH BERLIN GENEVA**

విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈరోజు సౌదీ అరేబియాలోని రియాద్‌లో భారత్-గల్ఫ్ సహకార మండలి-జిసిసి మొదటి విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటనలో ఆయన జిసిసి సభ్య దేశాలకు చెందిన విదేశాంగ మంత్రులతో కూడా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు. GCC భారత్ కు ప్రధాన వ్యాపార భాగస్వామిగా ఉంది. విదేశాంగ

మంత్రుల సమావేశం భారత్- జిసిసి మధ్య వివిధ రంగాలలో సంస్థాగత సహకారాన్ని సమీక్షించడానికి ఒక అవకాశం కల్పిస్తుంది. డాక్టర్ జైశంకర్ మంగళవారం నుండి రెండు రోజుల పాటు జర్మనీలో పర్యటిస్తారు. జర్మనీలో విదేశాంగ మంత్రి పర్యటించడం ఇది మూడోవసారి. జర్మనీ- భారతదేశపు ప్రముఖ వాణిజ్య భాగస్వాములలోను, అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిదారులలో ఒకటిగా ఉంది.  పర్యటనలో భాగంగా విదేశాంగ మంత్రి- జర్మనీ ఫెడరల్ విదేశాంగ మంత్రితో పాటు, ఇతర మంత్రులను కలుసుకుంటారు, భారత్- జర్మనీల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షిస్తారు. ఆ తర్వాత డాక్టర్ జైశంకర్ ఈ నెల 12 నుంచి స్విట్జర్లాండ్‌లో అధికార పర్యటన జరిపేందుకు జెనీవా వెళతారు. అంతర్జాతీయ సంస్థల అధిపతులు ప్రతినిధులతో సమావేశమవుతారు. NSD

**J&K-AMIT SHAH**:

జమ్మూ కాశ్మీర్లో శాసనసభ ఎన్నికలు పూర్తికాగానే పూర్తిస్థాయి రాష్ట్రం హోదా తిరిగి కల్పిస్తామని బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. జమ్ములో మాట్లాడుతూ మంత్రి జమ్మూ కాశ్మీర్లో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలు- రాజ్యాంగం పరిధిలో మొదటిసారిగా జరుగుతున్నందువల్ల చారిత్రాత్మకమైనవని అన్నారు. మోడీ ప్రభుత్వం 370 అధికరణాన్ని రద్దు చేసిన తరువాత జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవి. కాంగ్రెస్ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి మళ్లీ పాత పద్ధతిని అమల్లోకి తెచ్చి జమ్మూ కాశ్మీర్ ను మరోసారి ఉగ్రవాదం అగ్నిలోకి తోసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఈ కేంద్రపాలిత ప్రాంతంలో ఉగ్రవాద సంఘటనలను ఎన్డీఏ ప్రభుత్వం 70% మేరకు తగ్గించిందని అన్నారు. ఉగ్రవాదం స్వయం ప్రతిపత్తి అని చెప్పే పరిస్థితి మళ్లీ తలెత్తకుండా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, గుజ్జర్లు పహాడి భాకర్వాల్ దళితులతో సహా, ఏ ఒక్క వర్గానికి కూడా అన్యాయం జరగదని మంత్రి చెప్పారు. ఈ వర్గాల వారికి బిజెపి హయాంలో రిజర్వేషన్ కల్పించామని అమిత్ షా గుర్తు చేశారు. జమ్మూ కాశ్మీర్లో ఈనెల 18వ తేదీ నుంచి మూడు విడతలుగా

జరగనున్న శాసనసభ ఎన్నికలకు- పార్టీ ఎన్నికల ప్రచారానికి ఊపు అందించేందుకు కేంద్ర హోమ్ మంత్రి- రెండు రోజులపాటు జమ్ములో పర్యటిస్తున్నారు. NSD

## IMD-WEATHER

ఈరోజు కోస్తా ఆంధ్ర ప్రదేశ్ , యానాంలో- అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (IMD) హెచ్చరించింది. రానున్న 7 రోజుల్లో అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర మధ్యప్రదేశ్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. కేరళ, మాహే, కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం, దక్షిణ, కోస్తా కర్ణాటకలో కూడా రానున్న 4-5 రోజులలో భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. అలాగే ఢిల్లీ-ఎన్‌సిఆర్‌తో సహ దేశంలోని పశ్చిమ, మధ్య ప్రాంతాల్లో ఈ వారంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసింది. NSD

## PREZ-VP-PM PARALYMPICS

పారిస్ పారాలింపిక్స్ లో పురుషుల జావెలిన్ త్రో F41 పోటీలో బంగారు పతకం సాధించిన నవదీప్ సింగ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. నవదీప్ దేశం గర్వించేలా చేసారని, తన ప్రదర్శనలో గణనీయమైన అభివృద్ధిని కనబరిచాడని ముర్ము సామాజిక మాధ్యమం పోస్టులో పేర్కొన్నారు. పారిస్ పారాలింపిక్స్ మహిళల 200 మీటర్ల T12 ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్న సిమ్రాన్ శర్మను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖర్ , ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. సిమ్రాన్ సాధించిన విజయాలు వర్ధమాన క్రీడాకారులకు, ముఖ్యంగా అమ్మాయిలకు స్ఫూర్తినిస్తాయని ముర్ము అన్నారు. భవిష్యత్తులో సిమ్రాన్ దేశానికి మరెన్నో కీర్తి ప్రతిష్టలు తెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ దన్ ఖర్ సామాజిక మాధ్యమంలో చేసిన ఒక పోస్టులో సిమ్రాన్

శర్మ కఠోర శ్రమ, నిబద్ధత, పట్టుదల వల్ల ఈ విజయం సాధించారని ప్రశసించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ - సిమ్రాన్ శర్మ విజయం ఎంతో మందికి స్ఫూర్తినిస్తుందని అన్నారు. సిమ్రాన్ నిబద్ధత అద్భుతమైన నైపుణ్యాలను మోదీ ప్రశంసించారు. NSD

**RASHTRIYA POSHAN MAAH**:

దేశవ్యాప్తంగా ప్రస్తుతం అమలవుతున్న ఏడవ రాష్ట్రీయ పోషణ మాసవాల్లో భాగంగా ఇంతవరకు కోటి 37 లక్షల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభమైన పోషణ మాస ఉత్సవాలు ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతాయి. నెలరోజుల ఈ కార్యక్రమాన్ని గుజరాత్ నుంచి ప్రారంభించారు. రక్తహీనత పెరుగుదల పర్యవేక్షణ పోషకాహారం పోషన్ బి పదాయి భి నినాదం అమలుతో పాటు, దేశవ్యాప్తంగా పోషణ పరిపాలన వ్యవస్థకు- సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సహా, అనేక అంశాలపై ఈ మాసోత్సవాలు నిర్వహిస్తున్నారు. వీటితో పాటు- ఏక్ పేడ్ మా కే నామ్- అనే కార్యక్రమం ద్వారా, 13 లక్షల 95 వేల అంగన్వాడి కేంద్రాల్లో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇంతవరకు 39 లక్షలకు పైగా కార్యక్రమాలను రక్తహీనతపై నిర్వహించారని- మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ చెప్పింది. బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్, ఆంధ్ర ప్రదేశ్, ఉత్తరప్రదేశ్లో- ఈ ప్రచారం ఉధృతమైన స్థాయిలో జరుగుతోందని మంత్రిత్వశాఖ తెలియజేసింది. NSD

**BJP- CONGRESS AAP**:

హర్యానాలో ఎన్నికల పొత్తు పైన - భారతీయ జనతా పార్టీ - కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలను తీవ్రంగా విమర్శించింది. ప్రతిపక్షానికి మిషన్, విజన్ - రెండూ లేవని - బిజెపి ప్రతినిధి షహజాద్ పూనవాలా విమర్శించారు. హర్యానా శాసనసభ ఎన్నికల్లో- కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ - కూటమి ఏర్పాటు చేసుకోవచ్చని - ఊహ గానాలు వచ్చిన నేపథ్యంలో – పంజాబ్లో – కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఒకరికొకరు వ్యతిరేకంగానూ, ఢిల్లీలో అంతకుముందు కలిసి

ఉన్నారని - ఇప్పుడు హర్యానాలో రెండు పార్టీల మధ్య నెలకొన్న అనిశ్చితి - వారి అద్వాన్న స్థితిని ప్రతిభింబిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. NSD

**SUPER TYPHOON YAGI**:

ఈ ఏడాది ఇంతవరకు వచ్చిన తుఫాన్లలో అతిశక్తివంతమైన సూపర్ టైఫూన్ - యాగి - ఉత్తర వియత్నాం లో తీరం దాటింది. హైందన్ అనే దక్షిణ చైనా సముద్రంలోని ద్వీపంలో విస్తృతంగా విధ్వంసం సృష్టించిన ఈ తుఫాను వియత్నాంలోకి చొచ్చుకుని రావడంతో ఇద్దరు మరణించారు. వియత్నాం ఉత్తర ప్రాంతాల్లో తీరం దాటిన ఈ టైఫూన్ వల్ల గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ఈదురుగలులు వీచినట్లు అధికారులు తెలిపారు. NSD

**SHUKLA MP-I 08.09.2024**

**JAISHANKAR - RIYADH BERLIN GENEVA**

External Affairs Minister S Jaishankar will travel to Riyadh, Saudi Arabia today to attend the First India-Gulf Cooperation Council (GCC) Foreign Ministers' Meeting. During the two-day visit, he is also expected to hold bilateral meetings with Foreign Ministers from GCC member countries.

The GCC region has emerged as a major trading partner for India and is home to a large Indian expatriate community, numbering around 8.9 million. The Foreign Ministers meeting will be an opportunity to review and deepen institutional cooperation between India and the GCC across various sectors. On the second leg of the visit, Dr Jaishankar will travel to Berlin, Germany for a two-day visit from Tuesday. This will be his third bilateral visit to Berlin. Both India and Germany share a robust Strategic Partnership and Germany is one of India's prominent trading partners and among the largest Foreign Direct Investors. During the visit, the External Affairs Minister will meet German Federal Foreign Minister as well as the

leadership and other Ministers from the German government with an objective to review the entire gamut of bilateral relations between India and Germany. Dr Jaishankar will thereafter travel to Geneva, Switzerland for an official visit from 12th of this month. Geneva is home to a large number of UN bodies and international organizations. During the visit, the External Affairs Minister will meet with heads and representatives of international organizations with whom India is actively engaged. He will also meet Swiss Foreign Minister to review the close partnership between the two countries and explore avenues to enhance the bilateral relationship further.

**CB/ANUPAM/0419**

**SHUKLA MP-I 08.09.2024**

**AMIT SHAH - J&K**

Union Home Minister Amit Shah has said that only Central government and Prime Minister Narendra Modi can restore statehood to Jammu and Kashmir. Addressing a rally of BJP workers in Jammu, Mr Shah said, he himself had assured Parliament in August 2019 that statehood would be restored at an appropriate time after the Assembly elections. He said that these elections are going to be historic as it will be the first Assembly polls since the abrogation of Article 370 in the union terrotory. Home Minister said, for the first time since Independence, the electorate of Jammu and Kashmir will cast their votes under one flag – the Tricolour and under one Constitution drafted by Babasaheb Ambedkar. Mr Shah accused the opposition parties for wanting to bring back old systrm in Jammu and Kashmir and start talks with Pakistan. He asserted that till

there is no peace, there will be no talks with Pakistan. He said the NDA Government will not allow injustice to with any community including Gujjars, Pahari, Bakerwals and Dalits who were granted reservation by the BJP dispensation.

**Various Sources/0658**

**SHUKLA MP-I 08.09.2024**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast extremely heavy rainfall over Coastal Andhra Pradesh and Yanam today. The weather agency also forecast heavy rainfall over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, Tripura, and Madhya Pradesh during the next 7 days. According to the IMD, Kerala, Mahe, Coastal Andhra Pradesh, Yanam, South Interior Karnataka, and Coastal Karnataka will also witness heavy rainfall at isolated places during the next 4-5 days.

The Met department predicted light to moderate rainfall over parts of West and Central India, including Delhi-NCR, during the week.

**CB/SAKLEN/0525**

**SHUKLA MP-I 08.09.2024**

**PREZ-VP-PM PARALYMPICS**

President Droupadi Murmu has congratulated Navdeep Singh on winning a gold medal in the men’s javelin throw F41 event at the Paris Paralympics. In a social media post, President Murmu said that Navdeep has made the nation proud. She noted that Navdeep has shown significant

improvement in his performances and brought joy to sports lovers who have been following his journey.

President Murmu, Vice President Jagdeep Dhankhar, and Prime Minister Narendra Modi have also congratulated Simran Sharma on winning the bronze medal in the women's 200m T12 event at the Paris Paralympics.

In a social media post, President Murmu said that Simran's achievements will inspire budding athletes, especially girls. She expressed hope that Simran would bring more laurels to the nation in the future.

Vice President Jagdeep Dhankhar said that Simran Sharma's hard work, commitment, and resilience have brought her to this incredible milestone. He extended his best wishes for her future endeavors.

Prime Minister Narendra Modi said that Simran Sharma's success will inspire many people. He praised her commitment to excellence and her remarkable skills.

**MANIK/CB/ANUPAM/0545**

**SANT** **DP-I**

**07.09.2024**

**RASHTRIYA POSHAN MAAH**

Around one crore and 37 lakh activities have been conducted as part of the ongoing seventh Rashtriya Poshan Maah so far. The Poshan Maah which began on 1st of September will continue till 30th of this month. The one month campaign which was launched from Gujarat focuses on key themes including Anaemia, Growth Monitoring, Complementary Feeding, and Poshan Bhi Padhai Bhi, along with Technology for better governance across the nation. The campaign also emphasizes environmental

sustainability through the Ek Ped Maa Ke Naam initiative in which plantation is encouraged across all the operational 13.95 lakh Anganwadi centres.

Ministry of Women and Child development said in a statement that over 39 lakh activities have been conducted on Anemia, over 27 lakh activities on Growth Monitoring, almost 20 lakh activities on Complementary Feeding, over 18.5 lakh activities on Poshan Bhi Padhai Bhi, and 8 lakh activities on environmental sustainability through Ek Ped Maa Ke Naam. According to the Ministry, Bihar, Madhya Pradesh, Maharashtra, Tamil Nadu, Gujarat, Andhra Pradesh and Uttar Pradesh are among the top contributing States so far in the campaign.

**<><>ABHISHEK/ANAND/1313**

SANT DP-1 07/09/2024

**BJP- CONGRESS AAP**

The BJP today hit out at the Congress and AAP on the issue of alliance in Haryana and said that opposition alliance lacks mission and vision. Reacting to the speculations of the Congress- AAP alliance in Haryana Assembly elections, BJP Spokesperson Shehzad Poonawala said in New Delhi that in Punjab, AAP and Congress are against each other and in Delhi, they were together earlier. He said, now there are uncertainties between AAP and Congress in Haryana which shows their desperation.

Byte- Shehzad Poonawala
https://x.com/i/status/1832273800752210000

<><> Anand 1345

**KGS** **EP-II**

**07.09.2024**

**SUPER TYPHOON YAGI**

This year's most powerful storm, Super Typhoon Yagi made a landfall in northern Vietnam today after wreaking havoc in the Southern Chinese island province of Hainan. Two people lost their lives in Vietnam while in China's Hainan two persons were reportedly killed and dozens injured. The typhoon hit island districts of north Vietnam in the afternoon today and generated winds of up to 160 kilometre per hour near its centre. According to state media reports, a dozen people have gone missing at sea. A motorcyclist was killed after a tree fell on him in the northern Hai Duong province, while a body was recovered near the coastal city of Halong.

Vietnam's coastal city of Haiphong was among the hardest hit with power outages and smashed windows. Reports say, upto three metre high waves were seen hitting the coast.

The Typhoon hit Hainan yesterday, which has a population of more than 10 million. The storm felled trees, flooded roads and cut power to more than 800,000 homes.

Yagi had already claimed 16 lives in the Philippines, the first country it hit earlier in the week.

<<<>>> TRIPTI/ VARIOUS SOURCES/ 1809